జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 14,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 6



## సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి, ఏప్రిల్ 13:** భూపాలపల్లి పట్టణంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్లో శనివారం రోజున ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. 2024 25 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులను క్యుమిలేషన్ రికార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవా నాయక్ ,సిఐ శ్రీ నరేష్ కుమార్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ డైరెక్టర్ శ్రీ జాన్ థామస్ పాల్గొన్నారు అనంతరం జాన్ థామస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల వినయ విధేయతలతో చదవాలని తెలియజేశారు ఎంఈఓ దేవా నాయక్ గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీసి సృజనాత్మకత శక్తిని పెంపొందిస్తుందని తెలియజేశారు సిఐ నరేష్ కుమార్ గారు మాట్లాడుతూ...



### పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు కావాలని

## కోరిన నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- స్పందించిన సీఎం నిధులు మంజూరు చేస్తానని హామీ - ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లు నిధుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభ్యర్థన. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు.. - 2లో



## అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు

**- పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు చింతాం సాంబమూర్తి**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాశిబుగ్గ జంక్షన్ లో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు సమక్షంలో ఆదివారం బిజెపి నాయకులు భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం శుద్ధి చేసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీయే అనేక సార్లు అవమానించిందని, ఆయన ఆనవాళ్ళను సమూలంగా తుడిచి పెట్టేయాలని ప్రయత్నంచిందని గంట రవికుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ ను సంపూర్ణంగా గౌరవించింది బిజెపి పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, జిల్లా ఎస్సీ మోర్చా పదాధికారులు మైదం వీరస్వామి, ఉసిల్ల దయాకర్, కంజర్ల విజయ్, మారుమూల ప్రవీణ్, జన్ను ఆరోగ్యం.. వివరాలు 2లో..

## దళితబంధు అడుగుతే అరెస్టులా?

**- దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు భూతం మధు**



2 లో

## ఆనందోత్సాహాల నడుమ సంకీసా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం



**డోర్నకల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** పాఠశాలలో చదువుకుని 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. పెరుమాండ్ల సంకీసకు చెందిన జెడ్పిఎస్ఎస్ హై స్కూల్ పాఠశాల 1999 -2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంను ఉత్సహాంగా జరుపుకున్నారు. ఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగి పోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.

వివరాలు 2లో..

## పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు కావాలని కోరిన నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, ముఖ్యంగా తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.తొర్రురు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిధుల ద్వారా రూ.50 కోట్ల మేర నిధులు కేటాయించాలన్న అభ్యర్ధనను సీఎంకు వినతి చేశారు.పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా మరియు ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు అత్యవసరమని వివరించారు.ఈ అభ్యర్ధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు.సీఎం ను కలిసిన వారిలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాలక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పయనించాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీ జోసెఫ్ గారు బీనా మేడం గారు బోని మేడంగారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు

చింతల నవీన్‌మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్ మరియు బిజెపి నాయకులు అల్లి అజయ్, కందుకూరి శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ సంకీసా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

ప్రస్తుతం ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు, ఏమేమి చేస్తున్నారని ఒకరినొకరు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు.అనంతరం వారికి విద్యాబోధన చేసిన గురువులను పుష్పగుచ్చాలతో, శాలువాతో సన్మానించి ఆశీస్సులు తీసుకొని మెమొంటోలను అందజేశారు. సుమారు 52 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులుపిచ్చిరెడ్డి, సదానందం, నరేందర్, శ్రీనివాస్, అరుణ, శ్రీనివాస్, టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ లచ్చయ్యను పరామర్శించిన నాయకులు



**మరిపెడ, ఏప్రిల్13(ప్రజాజ్యోతి) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్నను మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,నాయకులు మెంచు అశోక్ కుమార్ లు ఆధివారం పరామర్శించారు.మరిపెడ మండల కేంద్రంలోని ఎస్బిఐ వద్ద ఈనెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు ఎడమ భుజం విరిగింది. విషయం తెలుసుకున్న నాయకులు అబ్బాయిపాలెం లోని లచ్చయ్య స్వగృహంలో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగితెలుసుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకావాలని సూచించారు.త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.వారి వెంట గుండగాని బాబు,ఉత్తేజ్ వర్మ ఉన్నారు.

# యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**- గ్రామ గ్రామాన దొడ్డి కొమరయ్య విగ్రహాల ఏర్పాటు చేయాలి..**
**- రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేస్తాం..**
**- యాదవుల ఆత్మగౌరవానికై పోరాడుదాం..**
**- తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్..**



**మరిపెడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి) :** యాదవులు వర్గాలుగా విడివిడిగా ఉంటే రాజ్యాధికారం రాదని,అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తేనే రాజకీయంగా ఎదుగుతామని, రాజ్యాధికారం సాధిస్తామని అని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా ఉద్యమ పోరాటం చేస్తామని యాదవులకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమాలు చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ స్థానాలలోనే కాక జనరల్ కేటగిరి అవకాశమున్న ప్రతి చోట యాదవులు పోటీచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ గ్రామాన దొడ్డి కొమరయ్య విగ్రహాలు నెలకొల్పి స్ఫూర్తి నింపుతామని అన్నారు..అలాగే 50 సంవత్సరాల నిండిన ప్రతి యాదవులకు తెలంగాణ ప్రభుత్వం 3000 రూపాయల టెన్షన్ ఇవ్వాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని గొర్రెల మేపుకొనుటకు కేటాయిం చాలని,ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రతి యాదవ కుటుంబానికి పది లక్షల రూపాయల ఎక్స్గ్రేసి ఇవ్వాలని,యాదవ కుటుంబంలో చదువుకొని ఉద్యోగం రాని ప్రతి నిరుద్యోగ యువకులకు ప్రభుత్వమే 10 లక్షల రూపాయలు కేటాయించి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా,ఎలక్షన్ పరిశీలకులుగా ఆయన వ్యవహరించారు.తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ సలహా దారులుగా బోర గంగయ్య యాదవ్,జిల్లా అధ్యక్షులుగా కల్లంచర్ల తిరుపయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంపల్లి శ్రీనివాస్ యాదవ్,జిల్లా కార్యదర్శిగా దొడ్డ ఉపేందర్ యాదవ్,జిల్లా కోశాధికారిగా ఏల్పుల లింగయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులుగా కొమ్మనబోయిన వెంకన్న యాదవ్,జిల్లా మీడియా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొంపెల్లి భరత్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా లొడంగి శ్రీనివాస్,పాక బిక్షం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగరపు రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు బోర మల్లయ్య యాదవ్,యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

# బాలాజీ మున్నూరుకాపు పరపతి సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- ములుగు జిల్లా అధ్యక్షుడిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన చింతనిప్పుల భిక్షపతి**
**- ప్రధానకార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పాడాల ఓం ప్రకాష్**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ఎడ్ల సంపత్,బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం ములుగు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.అట్టి ఎన్నికల్లో శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సహకార సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా మూడవ సారి చింతనిప్పుల బిక్షపతి ఏకగ్రీవంగా నియమితులయ్యారు.అనంతరం ఎన్నికల నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ..ఇప్పటికే రెండు సార్లు శ్రీబాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరు కాపు పరపతి సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపారని నూతన ఒరవడితో మున్నూరుకాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర చాలా చక్కగా పోషించారు. అందుకే మరొకసారి అంటే మూడవ సారి కూడా చింతనిప్పుల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి,ప్రధాన కార్యదర్శిగా పొడాల ఓం ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా తోట తిరుపతి,కోశాధికారిగా సముద్రాల రఘు,సంయుక్త కార్యదర్శిగా ఎ.సురేష్, కార్యవర్గ సభ్యులుగా గందె మధు,జి.రాజు,జి.బిక్షపతి, ఎస్.కుమార్,జి.విజేందర్, సహాయ కార్యనిర్వహణ కార్యదర్శిగా చక్రపు రాజు నూతన కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. అలాగే ఇప్పటికే రెండుసార్లు శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరుకాపు పరపతి సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపారు.నూతన ఒరవడితో మున్నూరుకాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర చాలా చక్కగా పోషించారు.అందుకే మూడవసారి కూడా చింతనిప్పుల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

## దళితబంధు అడుగుతే అరెస్టులా?

**- దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు భూతం మధు**

**మహాముత్తారం,ఏప్రిల్ 13. ప్రజాజ్యోతి :** దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయటం హేయమైన చర్య అని మహాముత్తారం మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు భూతం మధు అన్నారు.మహాదేవపూర్, కాటారం మహాముత్తారం, మల్హార్ రావు మండలాల దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం దళితుల గొత్తు నొక్కే ప్రయత్నేమని ఆయన మండిపడ్డాడు.శాంతి యుతంగా ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేస్తూ ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలని కోరితే ముందస్తు అరెస్టులు చేయటం సరైనది కాదని ప్రభుత్వ మొండి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పసుల నరేష్ భౌతి బాలయ్య అరిగెల సంతోష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు రేపు ఆఖరి అవకాశం

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 13 :**



గణపురం మండల కేంద్రంలో రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ యువతకు రేపు ఆఖరి తేదీ అని ఆదివారం గణపురం ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. ఆన్ లైన్లో సర్వర్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత, ఆఫ్ లైన్ దరఖాస్తు ఫాములను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈరోజుటి వరకు మొత్తం 1465 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

**-యువజన కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేసిన రాజేష్‌నాయక్**

**కొడకండ్ల రూరల్ ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి స్థానిక సమరంలో నెగ్గడం కోసం గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులకు రాజేష్‌నాయక్ ఆదివారం దిశ నిర్దేశం చేశారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం మండలంలోని పెద్ద బాయ్ తండా గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు వాంకుడోతూ మహేష్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ... గ్రామంలోని యువజన కాంగ్రెస్ నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చేస్తున్న పలు అభివృద్ధి పనులు చేస్తున్న కూడా కొందరు ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి వాటికి మీరంతా కలిసి కట్టుగా తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టే విధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూసే బాధ్యత యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చూసుకోవాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, ఐఎఫ్ఎస్సి మాజీ ఎంపిటిసి రామ్ కోటి, మాజీ కో ఆప్షన్ నెంబర్ లక్పతి, ఉపాధ్యక్షుడు యాకు, సేవ్ ,కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సంతోష్ ,పాటు తదితరులు పాల్గొన్నారు.



# కోరిన కోరికలు తీర్చే పాటిమిది ఆంజనేయస్వామి



**పాలకుర్తి ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ పాటిమీది ఆంజనేయస్వామిని శనివారం హనుమాన్ జయంతి ( హనుమాన్ జన్మోత్సవం )సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మండల దీక్ష స్వీకరించాడానికి తెల్లవారు జామునుంచే ఆంజనేయ భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పాటిమిది ఆంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామని మహావీర్ జయంతి సందర్భంగా మండల పూజకు మాలలు వేసుకొని స్వామిని దర్శించుకున్నామన్నారు. భక్తులకు పూజారి గంగు రఘు ప్రత్యేక పూజలు నిర్వహించరు.

# బలవర్ధక ఆహారంతో పిల్లలు త్వరితగతిన ఎదుగుతారు

**-ఐ సూపర్వైజర్ సరళ**



**కోడకండ్ల రూరల్,ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
మండలంలోని జీబీ తండా గ్రామంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లో శనివారం చిన్నారులకు ,పోషణ పక్షం,పోషణ మాసం,అన్నప్రసాన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నప్రసాన్న కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ సరళ,స్కూల్ హెచ్ ఎం రామనాథ్,అసిస్టెంట్ రమేష్,కార్యదర్శి సంతోష్, ఏఎన్ఎం సైదమ్మ, రజిత, ఆశ వినోద, ఏడబ్లూటీ స్వాతి,ఏడబ్లూ హెచ్ సోమిలి హాజరైయ్యారు. సరళ,అంగన్వాడీ టీచర్ స్వాతి మాట్లాడుతూ..అంగన్వాడి లో ఇచ్చే బలవర్ధక ఆహారంతో చిన్నారులు త్వరితగతి నా ఎదుగుతారని తెలిపారు . 6 నెలలు నిండిన ప్రతి చిన్నారికి బాలామృతం ఇస్తారన్నారు. బరువు ,ఎత్తు తక్కువ ఉన్న పిల్లలకు గుర్తించి వారికి బాలామృతం ఇస్తున్నామన్నారు. కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముందు ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

**-టీటీఐ ఎఫ్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల**




**పాలకుర్తి ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర సచివాల యం ముందు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ పౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల కోరారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మంజుల పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, చాకలి ఐలమ్మ పేరిట మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయలని ప్రభుత్వన్ని కోరారు. జనగామ జిల్లాకు అయిలమ్మ పేరు పెట్టాలని, మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ స్మారక పార్కు చేయాలని కోరారు. ఐలమ్మ రక్త సంబంధీకులకు, మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, సంపత్, రాజశేఖర్, చిట్యాల మంజుల, లింగమ్మ, పద్మ, సంధ్యారాణి, పాల్గొన్నారు. 25

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి



**బయ్యారం ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని పొడిగించాలని పిడిఎస్యు మాజీ నాయకులు నేతకాని రాకేష్ ప్రభుత్వాన్ని ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆది, సోమవారం మూడు సెలవుదినం కావడం, సర్వర్ ఇబ్బందులతో చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారని, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్లై చేసుకున్న వారికి రెవెన్యూ అధికారులు జారీ చేయడం ఆలస్యం అవుతుందని, చాలా మంది లబ్ధిదారులు ఇప్పటివరకు అప్లై చేసుకుని వారు చాలామంది ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తేదీని పొడిగించాలని వారు కోరారు.

# బిజెపి కుట్రలను తిప్పికొడదాం...రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**డోర్నకల్,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :**
డోర్నకల్ మండలంలోని కస్నా తండా పాత దుబ్బ తండా, కొత్తదుబ్బ తండా, గ్రామపంచాయతీ పరిధి లోని ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డా"బత్తుల శ్రీనివాస్ యాదవ్ జై బాపు,జై భీం,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ,అంబేద్కర్,భారత రాజ్యాంగం ఫ్లెక్సీ ఫోటోలను ప్రదర్శిస్తూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకో వడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని తెలిపారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడా లని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి,ప్రతి గడపకు వెళ్లి రాజ్యాంగానికి జరగబోయే ప్రమాదాన్ని ప్రజలకు తెలియపరుస్తామని అన్నారు. రాజ్యాంగం ,అణగారిన వర్గాలపై బిజెపి,ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి,భారత రాజ్యాంగ నిర్మాతను అవమానకంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చిత్తశుద్ధితో,అంకితభా వంతో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు .బిజెపి,ఆర్ఎస్ఎస్ రాజ్యాంగంపై పరోక్ష దాడి చేస్తూ మైనారిటీ వర్గాలైన ముస్లిం, క్రిస్టి యన్లను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రను ఆదర్శంగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్రలు,ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్ ,సీనియర్ నాయకులు శంకర్, ఆంగోతు వెంకన్న, మేకపోతుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, పగిడిపాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లెనిన్, కొత్త దుబ్బ తండ అధ్యక్షుడు బంటి, డిజె శ్రీనివాస్,రామకృష, తాళ్లపల్లి రాము,సాయికుమార్, మహేందర్, బండి ఉదయ్, బలబోయిన వీరబాబు,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్కారు బడి జ్ఞాపకాల జడి

**-ములక్కలపల్లి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సంబరాలు**



**డోర్నకల్ ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహ ం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాల నాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ములకలపల్లి హై స్కూల్ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ములక్కలపల్లి హై స్కూల్ పాఠశాలలో 1999 -2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండు దశాబ్దల్నారా తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి వి ద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. వచ్చిన పూర్వ విద్యార్థులు ములక్కలపల్లి ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. గురువులు చింతామణి, స్వామి,వెంకటయ్య ,వెంటారాజు, రుగ్మందరావు హెడ్మాస్టర్, బానోత్ శ్రీనివాస్, సైదులు, బాబురావు, నరేందర్, ఉపేందర్, కె శ్రీనివాస్, సంధ్యారాణి ,ప్రకాష్ రావు, రజిత, వీరయ్య, టెన్త్ క్లాస్ మిత్రులు పాల్గొన్నారు..

# పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**పెంచిన వంట గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి.**



**చెన్నారావుపేటఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు

# అక్రమ కేసులను రద్దు పర్చాలి..

**-సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టాలి**
**-ప్రభుత్వ భూములను రక్షించాలని పోరాడితే తప్పు ఎలా..?**
**-పిఓపి యాక్టివ్ ఉల్లంగించిన తాసిల్దార్ పై**
**_చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి**
**-ప్రభుత్వ భూమిలో కట్టడాలకు అనుమతులు ఇవ్వద్దు..**
**-పెట్రోల్ బంకుకు కేటాయించిన స్థలం సొంతమెలా అవుతుంది..?**
**-అనుమతులేని నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలి.**
**-భూ పోరాట కమిటీ-రాంనగర్, నర్సంపేట**

**నర్సంపేట,ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):** అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో బనాయించిన అక్రమ కేసులను వెంటనే రద్దు పరచాలని భూ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. భూ పోరాట కమిటీ, రాంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎదుట అక్రమ కేసులపై నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 121 లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని భూ పోరాట కమిటీ రామ్ నగర్ నేతృత్వంలో గత కొన్నేళ్లుగా పోరాట పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. 2010లో దళితులు రిలే నిరాహార దీక్షలు చేసి గుడ ెసెలు వేశారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దళితులకు మద్దతుగా నిలిచి నాటి కలెక్టర్ తో మాట్లాడారని గుర్తు చేశారు. అప్పటి జాయింట్ కలెక్టర్ వాకటి కరుణ ఇట్టి స్థలాన్ని సందర్శించి భూమిని పరిరక్షిస్తామని హామీని ఇచ్చానారు. సర్వే చేపట్టి నాలుగెకరాల ఆరు గుంటల మొత్తం స్థలం చుట్టూ హద్దులు కూడా పాతి అధికారులు కాపాడడానికి చర్యలు చేపట్టారని తెలిపారు. ఇట్టి భూమిలో బీపీసీఎల్ పెట్రోల్ బంకు ఉండేదని ఇది అప్పటికే మూతపడి ఉంది. వాస్తవానికి పెట్రోల్ బంకు పదవులు 11 గంటల స్థలాన్ని రెవెన్యూ అధికారులు బిపిసిఎల్ కంపెనీకి లీజుకు ఇచ్చారని, ఆ తర్వాత కల్తీ పెట్రోల్ విక్రయించారని కారణం చూపి అప్పటి విజిలెన్స్ అధికారులు బంకును మూత వేశారని అన్నారు. ఆ తర్వాత డీలరు వద్ద నుంచి మరో కొందరు బంకులు తీసుకున్నవారు



ఇట్టి స్థలాన్ని కైవసం చేసుకోవడానికి రెగ్యులరైజ్ చేయడానికి దరఖాస్తు చేశారని తెలిపారు. అప్పటి అధికారులు పీవోటీ యాక్ట్ ప్రకారం రెగ్యులర్ చెల్లుబాటు కాదని చాలా కాలం పాటు పక్కన పెట్టారని అన్నారు. ఆ తర్వాత 2010లో అప్పటి తాసిల్దార్ అవినీతికి పాల్పడి పాత దరఖాస్తు ఆసరా చేసుకుని దొడ్డి దారిలో పి ఓ డి యాక్ట్ విరుద్ధంగా రెగ్యులరైజ్ చేశారని అన్నారు. 2010 ముందే బంకు మూతపడి ఉన్నదని, బంకు కేటాయించిన భూమిని ఎలా కొందరికీ సొంతం చేస్తారని ప్రశ్నించారు. చట్ట ప్రకారం రెగ్యులర్ చేయడానికి ఈ భూమిని సొంతమని చెప్పుకుంటున్న వారు అర్హులే కాదని అన్నారు. వారు ఇండ్ల స్థలాలు లేకుండా లేరని, అప్పటికే వీరందరికీ పట్టణంలో పలుచోట్ల అతి విలువైన భూములు కలిగి ఉన్నారని అన్నారు. పి ఓ టి యాక్ట్ ప్రకారం ప్రకారం అసైన్డ్ దారుల నుంచి మరొకరికి బదిలీ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి ఇట్టి రెగ్యులరైజ్ ను రద్దు పరచాలని అన్నారు. దీనిని ఆసరా చేసుకొని పోలీసులు ఓ మహిళ ఇచ్చిన పిటిషన్ పై కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. తాము ఆస్తులను దోషం చేసి బెదిరింపులకు పాల్పడిన ఆధారాలు ఉన్నట్లయితే బహిరంగపరచాలని అన్నారు. ఇట్టి స్థలం వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని, సీసీ ఫుటేజ్ ల ఆధారాలు చూసి చట్ట ప్రకారం విచారణ చేపట్టాలని అన్నారు. వెంటనే దళితులపై పెట్టిన ఈ అక్రమ కేసులను పోలీసు అధికారులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సెలవుల దినాలను చూసి ఎలాంటి అనుమతులు లేకుండానే ఇట్టి స్థలంలో నిర్మాణం చేస్తున్నారని, మున్సిపాలిటీ అధికారులు ప్రేక్షకులుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే అనుమతులేని కట్టడాలను తొలగించాలని, ఇట్టి భూమిపై ప్రస్తుత రెవిన్యూ అధికారులు హాలో ఎలాంటి ఎన్ఓసీలు జారీ చేయలేదని ఓ వ్యక్తి అధికారులను తప్పుదోవ పట్టించి నివేదిక ఆధారంగా మాత్రమే మున్సిపాలిటీ అధికారులు నడుచుకోవాలని కోరారు. లేనిపక్షంలో భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో రిలే దీక్షలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల, ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని 2005- 6 పదవ తరగతి విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి పూల బొకేలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పాఠశాల లో గడిపిన గత స్మృతులను తలచుకొని ఆనందపరవశంతో మునిగిపోయారు. ఎలాంటి సందర్భాలలోనైనా బంధుమిత్రులతో కలసి మెలసి తోటి మిత్రుల కష్టాలను అర్థం చేసుకొని తమ వంతు సహాయంగా నిలబడడమే స్నేహానికి అర్థం అని వ్యక్తపరచుకున్నారు. కలసి చదువుకున్న అందరూ కలిసి ఒకే చోట తమ తమ భావాలను పంచుకొని కన్నీటి భాష్పంతో ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఎండి నూర్జహాన్, జంగాపల్లి లక్ష్మి మిత్ర బృందం పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేటఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం గుడి చైర్మన్ ఊడుగుల వేణుఆధ్వర్యంలోశ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలోశివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్మించారు. ముఖ్యఅతిథిగా ఆలయానికి చేరుకుని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మొక్కలు చెల్లించాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వట్టే తిరుపతి రెడ్డి,వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్ , తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నే బోయిన రమేష్,వట్టే శ్రీనివాసరెడ్డి. సిద్ధన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు మాజీ కాంగ్రెస్ సర్పంచ్, పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజ్, దొనకొండ కర్ణాకర్ రెడ్డి, రూపిక, శ్రావణ్ , పెరుమాండ్ల సుదర్శన్ రెడ్డి,సమ్మెట బిక్షపతి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే భరత్ కుమార్ రెడ్డి, సామల సంపత్, కుంట తిరుపతి, పోలాటి గణపతి రెడ్డి, గుల్లపల్లి రమేష్, బొమ్మెర కుమ్మాలు, పులి సారయ్య పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే




**హసన్ పర్తి, ఏప్రిల్ , 13 (ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధి లోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్,న్యాయవాది అయిన కూనూరు రంజిత్ గౌడ్ కుమారుడు కూనూరు శ్రీహిత్ సాయి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతి నిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెడగొట్టు వానతో రైతుకు అపారా నష్టం

**-చేతికొచ్చే పంట నేలపాలు... -లబోదిబోమంటున్నారైతులు...-ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి**

**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** మండలంలోనీ ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. ఈ వడగండ్ల వానతో చేతికొచ్చిన వరి పంట నెలపాలయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 20 ఎకరాలల్లో వడ్లు రాలిపోయి పంటనష్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దబాయ్ తండా గ్రామానికి చెందిన వాంకుడోతు తుకారాం తండ్రి లచ్యా అనే రైతు ఒక ఎకరాలల్లో వరి పంట సాగు చేశాడు. ఇంకో రెండు మూడు రోజుల్లో మిషన్‌తో కోత కోసేందుకు సిద్ధ మవ్వగా సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో ధాన్యం మొత్త ం నేలరాల డంతో రైతు లబోదిబో మంటు న్నాడు. ప్రకృతి చేసిన బీభత్సంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. 16



# ఇరవెన్నులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పాలకుర్తిఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):** మండ లం లోని ఈరవెన్ను గ్రామంలోని జిల్లా ఉన్నత ప్రజా పరిషత్ పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం నిర్వహించడం జరిగినది. పూర్వ విద్యార్థులు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుని,చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సుజాత, భాగ్యలక్ష్మి, బాలమల్లు, దయాకర్, రమేష్, కుమార్, యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.



**రాయపర్తి ,ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండలంలోని పెర్కవేడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు అయిన అబ్బోజు రాంసుధాకర్ కూతురు సువర్ణ వివాహానికి ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించినటీపీసీసీ మాజీ సెక్రటరీ బిళ్ల సుధీర్ రెడ్డి. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తిఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె రంగయ్య కూతురు సింధుర – జగదీష్ల వివాహా రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు . ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకుడు, బిఆర్ఎస్ మండల శాఖ కార్యదర్శి పూస మధు, యూసఫ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. 5

## కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

**భీమదేవరపల్లి ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
మండలంలోని ముత్తారంలో హనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా, కన్నుల పండువగా జరిగింది. ముత్తారంలో ఇప్పటివరకు కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 10 ఫీట్ల హనుమాన్ విగ్రహంతో, ర్యాలీలో 100 కు పైగా మంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. అన్ని చోట్లా కాషాయ జెండాలతో, జైశ్రీరామ్ నినాదాలతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ హనుమాన్ శోభాయాత్ర ప్రజలను ఎంతగానో అలరించింది. భక్తి పాటలపై హనుమాన్ దీక్ష స్వాములు నృత్యాలు చేస్తూ త్రికూటేశ్వర ఆలయం నుండి ర్యాలీగా ప్రారంభించి, అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ముగించారు. అంతకుముందు ఆలయ పూజారులు కోటేశ్వర చారి ,చక్రాచారి, అర్చన, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ద్వజారోహణ జెండాను అర్చకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు జండా ఊపి ప్రారంభించారు. ముత్తారం మహిళ కోలాట బృందం నృత్యాలు పలువురిని అలరించాయి. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. రత్నగిరి, కొప్పూర్, ముల్కనూర్, కొత్తపల్లి తదితర గ్రామాల హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంతరాలులేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యం

**తొర్రూరు, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )**
అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యంమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య లు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకురాలు కొండ బత్తుల రాధాదేవి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళి కృష్ణ, నాగమల్లయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ( ఎా ం తా ల ు యాజమాన్యా లు క్యాడర్లు మతాలు కులాలు అతీతంగా ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే చారిత్రక నేపథ్యంలో ఆవిర్భవించి మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్య అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించింద న్నారు. సమాజంలో అంతరాలు లేని విద్యను అందించడం కోసం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చైతన్య కార్యదర్శులు రాయలు ,వనజ, సుల్తానా బేగం, మౌనిక, మమత, స్రవంతి, పల్లవి, యమునా, వెంకటేశ్వర్లు, వంశీ, రజనీకాంత్, రంజిత్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్

**-ఇంచార్జి సరళ, అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి**




వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు. జయగిరి, అన్నాసాగర్,మడిపల్లి. గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేయడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సమ్మిదాన్ కార్యక్రమం . భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ఈ నిర్వహిస్తున్నామన్నారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని, బిజెపి నాయకులు రాహుల్ గాంధీని అవమానించినా, కుల ఘనన చేసి దాని ప్రకారం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. బడుగు,బలహీన, బహుజన బిడ్డల కోసం పరితపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని తెలియజేసారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల లాగా పని చేసి రాహుల్ గాంధీని రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. బ్లాక్ అద్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి. లక్ష్మారెడ్డి. జోరుక పూల. రామంచ దయాకర్. పుట్ట తిరుపతి. బిగుల్ల సురేష్. పల్లె దయాకర్. శ్రీనివాస్ రెడ్డి. జయగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్. ఆనసాగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్ యాదవ్. మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్. చిర్ర విజయ్ దుర్గయ్య. శ్రీరామ్. గొర్రె కిరణ్ కుమార్. చింత రమేష్. జక్కుల రవి. స్వామి. సంతోష్. ప్రవీణ్. కనపర్తి కిరణ్. తాళ్ల మధు. విసం సురేందర్ రెడ్డి. వెంకటేష్. అశోక్. మంద రాజు. డీలర్ రాజు. గౌరురాజి రెడ్డి. కూకట్ల రమేష్. దవ రవి, బండ చంటి రెడ్డి, నక్క రవి, అన్వర్, బండారి మొగిలి,సందరాజుసంతోష్, నందిపాక భాస్కర్, ఎర్ర ప్రకాష్ మదన్ గౌడ్, భగత్. శ్రీరామ్, ,అరుణ,, స్వాతి, ఆళ్ల దేవేందర్,నరేష్, యుగంధర్, కన్నెబోయిన కుమార్, దేవేందర్, భాస్కర్ , నితిన్ రెడ్డి, అనిల్, బుచ్చిరెడ్డి. కళ్ళు వెల్లి రాజు. కాందారి కిరణ్. సమ్మయ్య. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్35

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**భీమదేవరపలిఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**
1984. 85పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలం లోని వేలేరు గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ఉపాధ్యాయులతో కలిసి చేసి గతంలో మృతి చెందిన విద్యార్థుల ఆత్మ శాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆదివారం వేలేరు ఉన్నత పాఠశాలలో చదివిన చుట్టూ పక్కల గ్రామాల ఉన్న గ్రామాల విద్యార్థులు కలసి1984..85 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలో నీ వేలేరు గ్రామంలో గల ఉన్న ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థుల బృందం పాల్గొన్నారుఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. కలిసిన స్నేహితులు పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా కలసి ఉందామని , మంచి కార్యక్రమాలకు ముందుంటామని, తమ స్నేహితులలో ఎవరికైనా ఆపద ఉంటే ముందుంటామని, ఎవరైనా చనిపోతే చనిపోయిన మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో 1984 ...85 సంవత్సరం పూర్వ విద్యార్థుల సదస్సు వేలేరు మండల కేంద్రంలో గల హైస్కూల్లో ఘనంగా విద్యార్థులు నిర్వహించుకున్నారు. పాధ్యాయ బృందంనాగభూషణ ం, మల్లయ్య , సుధాకర్ రెడ్డి, ఆగయ్య, బసవ లింగయ్య, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, శాంతయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా శాలువతో సన్మానం చేసి, మెమెుంటోఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థిని, విద్యార్థుల బృందం పాల్గొన్నారు .

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్ , 13 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పెంచాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్**

**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రిపోర్టర్,ఏప్రిల్, 13(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు రోజుల తరబడి తీవ్రంగా ఇబ్బందులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా, దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో మీకు అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని, ఇదేమిటని తాసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలనుకున్న నిరుద్యోగులకు తీవ్ర నిరాశ, ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులో అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడుతుందని, దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. తరచూ సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు



తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరుసగా మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని మరో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు. 9

# చింతగట్టు, సూదన్ పల్లి గ్రామాల సమస్యలపై సిపిఎం మండల కమిటీ సర్వే.

**- మండల కమిటీ సభ్యులు అశోక్, సుచందర్**

**హసన్ పర్తి, ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలంలోని చింతగట్టు, సూదన్ పల్లి గ్రామాలలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో భాగంగా మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే ద్వారా వివిధ సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సైడ్ మోరీలు లేవు, మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చేతి పంపులు చెడిపోయాయి. వృద్ధులకు పెన్షన్లు అందడంలేదు. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దోమల మందు పిచికారీ చేయకపోవడం వల్ల దోమలు విచ్చలివిడిగా పెరిగిపోయాయి. ప్రతి మహిళకు నెలకు రూ. 2500 అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ఇచ్చినప్పటికీ అది నెరవేరలేదు. కరెంట్ బిల్లుల, గ్యాస్ సబ్సిడీ సమస్యలపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నల్లాలు వేయడం వల్ల దెబ్బతిన్న రోడ్లను కొత్తగా వేయడం లేదు. మరియు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు అని ఆయన అన్నారు. ఈ సర్వేలో పార్టీ కార్యకర్తలు , దామెర గట్టయ్య, దామెర సాంబ, దాట్ల



వంశీ, దామెర సంపత్, పుల్ల అనిత, దామెర రమ, నందమూరి రాధ, జన్ను బుజ్జమ్మ, సన్ని, తిరుమల రమ్య, వేలు రజిత లు పాల్గొన్నారు. 33

# కుటుంబ కలహాలతో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**



మండలంలోని నిలిబండ తండా గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో వరంగల్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గూగులోతు నీలా (28) డాటర్ ఆఫ్ హెంలా ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై చింత రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 27

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి, ఏప్రిల్ , 13(ప్రజాజ్యోతి):**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పలివేల్పుల గ్రామానికి చెందిన గదారబోయిన రాజు (రైతు రాజు) తల్లిదండ్రులు గదారబోయిన చిత్తయ్య, ఈరమ్మ జ్ఞాపకార్థం పలివేల్పుల క్రాస్ రోడ్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.